

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా. 6:21 (శనివారం)
సెహరీ
ఉ. 5:02 (ఆదివారం)

## గండిపడిన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

2లో




నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...

# సూర్య

www.suryaa.com

## ఎన్టీఆర్ - కృష్ణా

శనివారం 8 మార్చి 2025 — పేజీలు 8


### మేడంను కాను...

# ఎప్పటికీ మీ భువనమ్మను...



- కొమరవోలు గ్రామాన్ని ఎన్నడు మరువను....
- విభేదాలను మాట్లాడి పరిష్కరించుకోండి.....
- గ్రామస్తులతో ముఖాముఖి సమావేశంలో నారా భువనేశ్వరి

**పామర్రు మార్చి 7 మేజర్ న్యూస్ :** పామర్రు మండలంలో తన దత్తత గ్రామమైన కొమరవోలు గ్రామంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి గ్రామ ప్రజలతో ముఖాముఖి సమావేశం 2

### నగరాలకు పరిమితమైన

# ప్రీస్కూల్

### మచిలీపట్నంలో ఏర్పాటు



- పదిహేడేళ్లలో మరో నగరంలో మరో బ్రాంచ్
- మహిళా ఎంట్రప్రెన్యూర్‌గా అవార్డులు, రివార్డులు
- ఎందరికో ఉపాధికల్పిస్తూ ముందుకు సాగుతున్న బ్లోసెమ్ బిజి బడ్స్ అధినేత్రి కన్య
- ఉమెన్స్ డే సందర్భంగా కన్యతో ఇంటర్వ్యూ 2



### సమస్యలను వెలుగులోకి తెచ్చే..

# జర్నలిస్టులకు ఎన్నో సమస్యలు

- 17 యేళ్లుగా పోరాటం
- టిడ్కో ఇళ్లు కట్టివ్వాలని 2019కు ముందే సీఎం చంద్రబాబు ఆదేశాలు
- అధికారంలోకి రావడంతో జర్నలిస్టులను పట్టించుకోని వైసీపీ
- పేదలకు స్థలాలు ఇచ్చిన విధంగానే జర్నలిస్టులకు స్థలాలివ్వాలి
- జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



**గన్నవరం, మార్చి 7, మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీలో ప్రస్తావించారు. నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మిగతా 7లో...



### ఆడపిల్లల సంరక్షణ అమలులో...

# తీవ్ర అలసత్వం

- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- సమగ్ర శిశు అభివృద్ధి పథకాలు అమలు ఎక్కడ?

వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## గండిపడిన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్



**విజయవాడ మేజర్ న్యూస్ :** 2024లో వచ్చిన బుడమేరు వరదల కారణంగా బుడమేరు డైవర్షన్ ఛానెల్, శాంతి నగర్, ఇబ్రహీంపట్నం మండలం వద్ద గండిపడిన ప్రాంతాన్ని స్థానిక రైతులు, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ శుక్రవారం పరిశీలించారు. అలాగే వెలగలేరు వద్ద దెబ్బతిన్న బుడమేరు రెగ్యులేటర్‌ను, బుడమేరు డైవర్షన్ ఛానెల్‌లో ఉన్న సైఫన్లను తనిఖీ చేసి, వాటి వద్ద ఉన్న సమస్యలను తెలుసుకుని అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మైలవరం నియోజకవర్గంలో 2024 వరదల వల్ల జరిగిన ఇరిగేషన్ నష్టాల గురించి రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా బుడమేరు, పులివాగు, కోతుల వాగులకు పడిన గండ్లు, మైనర్ ఇరిగేషన్ చెరువుల గురించి చర్చించారు. సంబంధిత అధికారులు అంచనా వ్యయాలను ప్రభుత్వానికి పరిపాలన అనుమతి కోసం పంపినట్లు తెలిపారు. అనుమతులు రాగానే వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం నాటికి ముందే పూర్తిచేస్తామని హామీ ఇవ్వటం జరిగినది. ఈ పనుల కోసం దాదాపు రూ. 100 కోట్లు అంచనాలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలియజేశారు.

## ఆడపిల్లల సంరక్షణ అమలులో తీవ్ర అలసత్వం



### నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### సమగ్ర శిశు అభివృద్ధి పథకాలు అమలు ఎక్కడ?

**పెడన, మేజర్ న్యూస్:** ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆడపిల్లల సంరక్షణ పథకాల కోసం ప్రత్యేకమైన విధి విధానాలు నిర్వహిస్తూ ఉంటారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆడపిల్ల సంరక్షణ పథకానికి సంబంధించిన పుస్తకాలు, ఎల్ఐసి బాండ్లు మెచ్యూరిటీ కాలం ముగిసిన, కనీసం మూడు నెలలకు కూడా అందజేయడం లేదని ఆడపిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 18 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వాలు ఆడపిల్లలకు ప్రత్యేకమైన పథకాలను ప్రవేశపెట్టారు. ఒక ఆడపిల్ల గలవాళ్ళకి లక్ష రూపాయలు ఇద్దరు ఆడపిల్లలు కలవారికి ఒక్కొక్కరికి 30,000 చొప్పున ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత తీసుకోవాలని ప్రత్యేకమైన ఎల్ఐసి బాండ్లను స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు ఇచ్చారు. కానీ ఆ బాండ్లు మెచ్యూరిటీ తీరి స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి వెళితే కనీసం మూడు నుండి నాలుగు నెలలు పడుతుందని అధికారులు చెబుతున్నారని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. అంతేగాక కొన్ని స్త్రీ శిశు సంక్షేమ కార్యాలయంలో అధికారులు ఇంకా దానికి సంబంధించిన నిధులు రాలేదని ఎప్పుడు వస్తాయో తెలియదని అధికారులు అంటున్నారని తెలుపుతున్నారు.ఆడపిల్లల పట్ల ఇంత వివక్ష సరైనది కాదని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఒకపక్క మహిళా దినోత్సవ రోజున మాత్రం నాయకులు మహిళలకు అది చేస్తాం ఇది చేస్తాం అని వాగ్దానాలు చేయటమే తప్ప చేసింది ఏమి లేదని ఉన్న పథకాలు కూడా నీరు కారుతున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లాలో మెచ్యూరిటీ తీరిన ఆడపిల్లల సంరక్షణ పథకానికి చెందిన బాండ్ల నగదును వెంటనే ఆడపిల్లల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా శ్రీ భద్రావతి సమేత భావనాబుుషి రథోత్సవం

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల గోటకంలో పద్మశాలీ సంఘ కుటుంబ సభ్యుల, సంఘ పెద్దలు ఆధ్వర్యంలో శ్రీ భద్రావతి సమేత భావనాబుుషి వార్ల 35వ వార్షిక రథోత్సవం ఘనంగా నిర్వహించారు,. శ్రీ భద్రావతి సమేత భావనాబుుషి వార్ల ఊరేగింపు రాత్రి పద్మశాలీ సంఘ కుటుంబ సభ్యుల అన్న సమారాధన కమిటీ పెద్దలు తుమ్మలచర్ల మురళీకృష్ణ తదితర సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామి వారి రథం ఊరేగింపు, పద్మశాలీ కుటుంబ అన్న సమారాధన ఎంత వైభవంగా జరిగింది సుమారు 1000 మందికి అన్న సమారాధన నిర్వహించారు.. ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించుకుని ఆయన ఆశీస్సులు పొందాలని కమిటీ వారి కోరారు.శ్రీ భద్రావతి సమేత భావనాబుుషి స్వామి కమిటీ సభ్యులు తుమ్మలచెర్ల మురళీకృష్ణ, ఆకురాతి సుబ్రమణ్యేశ్వరరావు, ఆకురాతి నాగేంద్ర, తిరందాసు పవన్, నందం పాండు రంగారావు, భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి రథోత్సవంలో విశేష పూజలు నిర్వహించారు.

# మేడంను కాను... ఎప్పటికీ మీ భువనమ్మను...



(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని మహిళలను పలకరిస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గ్రామంలోని సమస్యలను ఆమెకు వివరించారు. గత ఐదేళ్లుగా గ్రామంలో కనీసం రోడ్ల మరమ్మత్తులు కూడా చేయలేదని గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గత ఐదేళ్లుగా సున్నా వడ్డీ రావడం లేదని డ్వాక్రా సంఘాల మహిళలు ఆమెకు విశదీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మీశ్వరి అనే మహిళ "కష్టాలను ఓరిమి తో... సహన శీలివై పూలబాటనడిచిన ఓ మాతా భువనేశ్వరమ్మా...." అంటూ రచించిన కవిత్వాన్ని కానుకగా అందించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ నన్ను మేడం అని పిలవవద్దు నేను మీ భువనమ్మను అని పేర్కొన్నారు. కొమరవోలు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ గ్రామాన్ని ఎప్పుడూ మర్చిపోనన్నారు. ప్రజలు అడిగినవి చిన్న చిన్న సమస్యలేనని పేర్కొంటూ ఇచ్చిన హామీలతోపాటు సమస్యలన్నింటిని చంద్రబాబు పరిష్కరిస్తారన్నారు. గ్రామంలో విభేదాలు ఉంటే మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని, వర్గాలను పక్కన పెట్టాలని పిలుపునిచ్చారు. గ్రామస్తులందరూ కుటుంబం మాదిరి కలిసి ఉండాలని, ఒకరికి భయపడి గ్రామస్తులు తల దించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పుట్టిన గ్రామానికి మనమందరం కలిసి మంచి చేసుకుందామని, గ్రామంలో ఇంకా చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ భువనమ్మను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. దత్తత తీసుకున్న తర్వాత గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరిలపై తమకు ఎంతో నమ్మకం ఉందన్నారు. కొమరవోలు ప్రజలు భువనేశ్వరి సేవలను తరతరాలుగా గుర్తుంచుకుంటారని ఈ సందర్భంగా గ్రామస్తులు పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ తన నియోజకవర్గంలో గ్రామాన్ని భువనేశ్వరి దత్తతగా స్వీకరించి అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్వగ్రామం తన నియోజకవర్గంలో ఉండటం తన పూర్వజన్మ సుకృతమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పూర్తి చేదోడుగా నిలుస్తూ అన్న నందమూరి తారక రామారావు నియోజకవర్గం అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా భువనేశ్వరి అందిస్తున్న సహకారం మరువలేనన్నారు. కొమరవోలు గ్రామంతో పాటు నియోజకవర్గ ప్రజల తరఫున ఆమెకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నగరాలకు పరిమితమైన ప్రీస్కూల్ మచిలీపట్నంలో ఏర్పాటు







**పదిహేడేళ్లలో మరో నగరంలో మరో బ్రాంచ్**

**మహిళా ఎంట్రప్రెన్యూర్‌గా అవార్డులు, రివార్డులు**

**ఎందరికో ఉపాధికల్పిస్తూ ముందుకు సాగుతున్న బ్లోసెమ్ బిజి బడ్స్ అధినేత్రి కన్య**

**ఉమెన్స్ డే సందర్బంగా కన్యతో ఇంటర్వ్యూ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మెట్రోపాలిటన్ సిటీలు, నగరాలకే పరిమితమైన ప్రీస్కూళ్ల సంస్కృతి ప్రస్తుతం అన్ని ప్రాంతాలకు విస్తరిస్తోంది. దాదాపుగా పదిహేడేళ్ల క్రితం 2008 సం.లో మచిలీపట్నంలో ప్రీ స్కూల్ ఏర్పాటు చేసి ఎంతో మంది ఆ రంగంలోకి అడుగులు వేసేలా ఆదర్శంగా నిలిచారు. బ్లోసెమ్ బిజి బడ్స్ ప్రీ స్కూల్ అధినేత్రి ఎ.కన్య. ఉమెన్స్ డే సందర్భంగా ఆమెతో చిరు ఇంటర్వ్యూ మీకోసం ప్రీ స్కూల్ గాని ప్లే స్కూల్ అనేవి గతంలో పెద్ద పెద్ద నగరాలకే పరిమితమయ్యేవి. కాని నేడు మచిలీపట్నంలో కూడా ప్రజలకు అందుబా టులోకి రావడం గమనార్హం. ఇప్పుడిప్పుడే తల్లీదండ్రుల నుంచి ఆదరణ లభిస్తోంది. చిన్న పిల్లలతో తల్లీదండ్రులే వేగలేరు. అటువంటిది పదుల సంఖ్యలో ఉండే చిన్న పిల్లలతో గల ప్రీ స్కూళ్లు నిర్వహిస్తున్నది వయస్సు మీరిన వారు అనుకుంటే తప్పులో కాలేసినట్లే మూడు పదుల వయస్సు లేని వారు కూడా ఎంతో ఓర్పుతో నేర్పుతో ఈ ప్లే, ప్రీ స్కూళ్లను నిర్వహిస్తుండటం విశే షం. బిజి యుగంలో ఉద్యోగస్తుల పిల్లల బాధ్యతను ప్రీ స్కూళ్లు మోస్తున్నాయి. భార్యాభర్తలు ఇరువురు ఉద్యోగుల్కెతే వారి పిల్లల ఆలనాపాలనా చూసేందుకు ప్రీస్కూళ్లు,ఎంతగానో,ఉపయుక్తంగా ఉంటున్నాయి. అయితే ఈ ప్రీస్కూల్ ఏర్పాటు ద్వారా ఉపాధి పొందుతూ మరికొంత మందికి ఉపాధినిస్తూ ముందుకు సాగవచ్చని నిరూపించారు మచిలీపట్నంకు చెందిన ఎ.కన్య. ఆమె, మచిలీప ట్నంలో బ్లోసెమ్ బిజి బడ్స్ ప్రీస్కూల్‌ను ఏర్పాటు చేశారు. దాదాపుగా దశాబ్ద కాలంలో ఆమె ఎంతో మంది ప్రీ స్కూల్స్ ఏర్పాటుకు ఆదర్శంగా నిలిచారు. మచిలీపట్నంలోనే ఆమె స్ఫూర్తితో ప్రీస్కూల్‌ను ఆరంభించేందుకు ఉత్సాహంగా అడుగులు వేసి ఏర్పాటు చేసి ఉపాధి పొందుతున్నారంటే ఆ ఘనత కన్యదే కావడం విశేషం.

**యుక్త వయస్సు అంతకు మించి పరిణితితో..!**

ఈ తరుణంలో చిన్న పిల్లల ఆలనాపాలనా చూసేందుకు తల్లీదండ్రులకు కష్టతరం. ఉద్యోగులు శెలవులు పెట్టి మరీ పిల్లలను చూసుకోవాల్సి ఉంది. ఈ తరుణంలో వారికి బ్లోసెమ్ బిజి బడ్స్ ప్రీస్కూల్ ఒక వరంగా మారిందంటే అతిశయోక్తి కాదు. యుక్త వయస్సులో అంతకు మించి మరింత పరిణితితో ప్లే - ప్రీ స్కూల్‌లో చేరిన చిన్నారుల ఆలనా పాలనకు ప్రత్యేకంగా రూపొందించుకున్న మాన్యువల్‌తో ముందుకుసాగారు కన్య. గడచిన పదిహేడేళ్లుగా సదరు ప్రీస్కూల్‌ను నిర్వహిస్తూ నగరంలో మంచి పేరు సంపాదించారు. తల్లీదండ్రుల అవసరాలకనుగుణంగా ప్రీ స్కూల్‌ను మార్చుకుంటూ ఆమె ఉపాధి పొందడంతో పాటు దాదాపుగా 20 మందికి పైగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. ఇటీవలే విజయవాడకు సమీపంలో ఉయ్యూరులో మరో బ్రాంచ్‌ను కూడా ఆరంభించడం విశేషం.

**పాఠశాలలో ఇన్‌స్ట్రక్చర్‌గా అనుభవంతో..**

కన్య మచిలీపట్నంలో అమలేశ్వరీ స్కూల్‌లో ఇన్‌స్ట్రక్చర్‌గా కెరీర్ ఆరంభించడం తనకు విద్యార్థినీవిద్యార్థుల భావాలు, వారి అవసరాలు తదితర అంశాలపై అవగాహన ఏర్పడటానికి దోహదపడ్డాయని బ్లోసం బిజి బడ్స్ అధినేత్రి ఎ.కన్య పేర్కొన్నారు. ఆ తర్వాత లిటిల్ ఫ్లవర్ ది లీడర్ స్కూల్‌లో ఇంగ్లీషు టీచర్‌గా చేసిన అనుభవం కూడా ఎంతో ఉపయుక్తమయ్యిందన్నారు. ఆ అనుభవంతో, స్కూల్‌లో చేరేముందు చిన్నారుల కోసం ప్రత్యేకంగా ప్రీస్కూల్ ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. భర్త కిషోర్ కుమార్ ప్రోత్సాహంతో బ్లోసెం బిజి బడ్స్ ప్రీ స్కూల్ ఏర్పాటు చేశానన్నారు.మచిలీపట్నంలో,మాదే తొలి ప్లే స్కూల్ అని బ్లోసమ్ కిడ్స్ స్కూల్ నిర్వాహకురాలు కన్య పేర్కొన్నారు. ప్రారంభంలో తల్లీదండ్రులు తమ పిల్లలను వదిలి వెళ్లేందుకు కాస్త భయపడేవారని, వారికన్నా మేము తీసుకునే జాగ్రత్తలు, స్కూల్లో గల సౌకర్యాలు చూసి వారు ధైర్యంగా మా కిడ్స్ స్కూల్లో పిల్లలను విడిచి ఉద్యోగాలకు వెళ్తున్నారన్నారు. తల్లీదండ్రుల ప్రోత్సాహంతోనే తమ స్కూల్ 17సం.లోకి అడుగిడుతోందన్నారు. సిటిల్లో ఉండే సౌకర్యాలను ఎప్పటికపుడు మచిలీపట్నం ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని ఆమె వివరించారు.



# ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర యూనిట్‌గానే అమలు చేయాలి



విజయవాడ మేజర్ న్యూస్ : ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాల యూనిట్గా గా ఎస్సీ వర్గీకరణ అంశంలో ముందుకు వెళతామని ప్రకటించడం మాదిగ, మాదిగ ఉప కులాలను కొంత అయోమయంలో పడినట్లు భావిస్తున్నామని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. శుక్రవారం అలంకార్ ధర్నా చౌక్‌లో ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా కాకుండా రాష్ట్ర యూనిట్‌గా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ సమస్య పరిష్కారానికి మూలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాడు 1996లో రామచంద్రరాజు కమీషన్ సిఫార్స్ యిన 2008లో ఉషా మెహ్రా కమీషన్ నివేదికలయిన జనాభా దామాషా ప్రకారం ఎస్సీ లను వర్గీకరించాలని సూచించాయన్నారు. ఆనాడు కానీ, నేడు కానీ జిల్లాల యూనిట్ అనే ప్రస్తావనని ఎప్పుడు ఎక్కడ లేదని, ఉదా? పంజాబ్, హర్యానా, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలను చూసుకుంటే అర్ధమౌతుంది వర్గీకరణకు మూలాధారం చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి దక్కాలని సామాజిక న్యాయ సూత్రాన్ని ప్రవేశపెట్టిన చంద్రబాబునాయుడు విభజిత రాష్ట్రంలో జిల్లాల వారి వర్గీకరణ అనే అంశాన్ని ముందుకు తీసుకురావడంతో మాదిగ, మాదిగ ఉప కులాలతో పాటు కొన్ని సంచార కులాలు తీవ్రమైన ఆందోళనకి గురౌతున్నాయన్నారు. జిల్లా యూనిట్గా వర్గీకరణ జరిగితే ఆయా జిల్లాల్లో అభివృద్ధి చెందిన రెండు కులాలే అనుభవించడానికి మిగిలిన కులాలకు అన్యాయం జరగడానికి అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా విద్యా, ఉద్యోగ నియామకాలు, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి నియామకాలు, ఇంజనీరింగ్ మెడికల్ నియామకాలు, కేంద్రీయ, విద్యా సంస్థలలో, నియామకాలు యూపీఎస్ సీ లాంటి నియామకాలను ఏ విధంగా చేపడతారో అర్థం కాని అయోమయం పరిస్థితి నెలకొందన్నారు. అంతే కాకుండా కొన్ని కులాలు, కొన్ని కొన్ని ప్రాంతాలలో పరిమితంగా ఉంటాయని, కొన్ని జిల్లాలలో అధిక సంఖ్యాకులుగానూ, కొన్ని జిల్లాలలో అల్ప సంఖ్యాకులుగా కనిపిస్తూ ఉంటారు. వీరందరికి సామాజిక న్యాయం దక్కాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక న్యాయ సూత్రం శాశ్వతంగా నిలబడాలంటే జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ జరగాలన్నారు. జిల్లా యూనిట్ అనే అంశాన్ని పునరాలోచించి రాష్ట్ర యూనిట్ గానే జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ అమలు చేయాలని రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ కి రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. నాడు నేడు వర్గీకరణ సమస్య పరిష్కారంలో ముఖ్యమంత్రిగా మీరు ఉండటం మాదిగలకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తూ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ సమస్యని పరిష్కరిస్తారని మాదిగ, మాదిగ ఉపకులాల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు మాణి కొండ శ్రీధర్ మాదిగ, ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, గుండాల ఆనంద్ మాదిగ, పరసా రామయ్య, తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## వినూత్నమైన పెయింట్ స్టూడియోను ప్రారంభించిన బిర్లా ఓపస్ పెయింట్స్



విజయవాడ మేజర్ న్యూస్ : ఆదిత్య బిర్లా గ్రూప్‌లోని గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్ తన మొట్టమొదటి బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియోను ఆవిష్కరించింది. వినియోగదారులు రంగులను ఎలా అన్వేషించాలి.. ఎంచుకోవాలో పునర్నిర్వచించే పరిశ్రమలో మొట్టమొదటి అనుభవ కేంద్రంగా దీన్ని తీర్చిదిద్దారు. ఈ మైలురాయి ఆవిష్కరణ, ప్రీమియం ఆఫర్లు, నిజంగా లీనమయ్యే వినియోగదారుని అనుభవం ద్వారా పెయింట్, అలంకరణ పరిశ్రమను మార్చేందుకు బ్రాండ్ నిబద్ధతను సూచిస్తుంది. గురుగ్రామ్‌లో ప్రారంభమైన ఈ కేంద్రం, వినియోగదారుల కోసం ప్రత్యేకమైన ఎంపికల ఎంపికతో 170కి పైగా ఉత్పత్తులను కలిగి ఉంది. రాబోయే నెలల్లో న్యూఢిల్లీ, ముంబయి, నవీ ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, లక్నో, జైపూర్, అహ్మదాబాద్, సూరత్‌లలో అదనపు అనుభవ కేంద్రాలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోందని బిర్లా ఓపస్ పెయింట్స్ సీఈఓ రక్షిత్ హర్గవే పేర్కొన్నారు.

## మహిళా ప్రయాణికులకు ఉచిత ఫ్రెష్ కార్డ్




విజయవాడ మేజర్ న్యూస్ : మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మార్చి 7, 8 తేదీలలో తమ అన్ని మార్గాల్లో ఫ్రెష్‌బస్ లో ప్రయాణించే మహిళలకు ఉచిత ఫ్రెష్ కార్డులను ఫ్రెష్‌బస్ అందజేస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ ఆఫర్ ఫ్రెష్‌బస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకునే మహిళలకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. దీని ద్వారా, వారు తమ తదుపరి 10 ట్రిప్పులలో ప్రతిదానికీ రూ. 50 తగ్గింపు పొందగలరు. ఫ్రెష్‌బస్ ఫ్రెష్ కార్డ్ తరచుగా ప్రయాణించేవారికి ప్రతి ప్రయాణంలో పొదుపును అందిస్తుందన్నారు. అందువల్ల, క్రమం తప్పకుండా ప్రయాణించే వ్యక్తులకు తాజా కార్డు మరింత ప్రయోజనకరంగా మారుతుందన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఫ్రెష్‌బస్ మహిళల కోసం ప్రత్యేకంగా ఫ్రెష్ కార్డును తీసుకువచ్చిందని, మార్చి 7, 8 తేదీలలో ప్రయాణించే మహిళలకు ప్రత్యేకంగా ఫ్రెష్ కార్డులను అందించగలరన్నారు. దీని ద్వారా వారు తరువాత ఆరు నెలల పాటు చేసే 10 ట్రిప్పులపై రూ. 500 తగ్గింపు (ఒక్కో ట్రిప్పుకు రూ. 50 తగ్గింపు) పొందగలరనీ తెలిపారు.

## ఫ్లిప్‌కార్ట్ ఆధ్వర్యంలో సమర్థ్ వర్క్‌షాప్



విజయవాడ మేజర్ న్యూస్ : భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, చిన్న వ్యాపారాలు చేతివృత్తుల వారికి తగిన సాధికారిత అందించటం పట్ల తన నిబద్ధతను మరింతగా వెల్లడిస్తూ ఆంధ్ర ప్రదేశ్‌లోని నరసరావుపేటలో ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ వర్క్‌షాప్ ఈ ప్రాంతంలోని మహిళా స్వయం సహాయక బృందాలు, వ్యవస్థాపకులు, మహిళా విద్యార్థులలో వ్యవస్థాపకత డిజిటల్ చేరికను పెంపొందించడానికి కీలక వేదికగా పనిచేయడం లక్ష్యంగా పెట్టుకుందని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ తెలిపారు. ఫ్లిప్‌కార్ట్ వర్క్‌షాప్‌లో మహిళా వ్యవస్థాపకులు, స్వయం సహాయక బృందాలు, విద్యార్థులు సహా 70 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు, వ్యాపార వృద్ధికి డిజిటల్ వాణిజ్యాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు. ఈ సెషన్‌లో మార్కెట్ అవకాశాలు, ఉత్పత్తి జాబితాలను మెరుగుపరచడం చేయడం, ఉత్పత్తి ఇమేజింగ్‌ను మెరుగుపరచడం, గ్రామీణ వ్యవస్థాపకులు ఇ-కామర్స్ పర్యావరణ వ్యవస్థలో సజావుగా కలిసిపోవడానికి లాజిస్టిక్స్ మద్దతును క్రమబద్ధీకరించడంపై లోతైన చర్చలు జరిగాయి. ఫ్లిప్‌కార్ట్ యొక్క సమర్థ్ వర్క్‌షాప్ వంటి కార్యక్రమాలు ఈ ప్రాంతంలోని మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక బృందాలకు వారి వ్యాపారాలను డిజిటల్‌గా విస్తరించడానికి అవసరమైన నైపుణ్యాలు, డిజిటల్ సాధనాలతో సన్నద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

## తాగునీటి ఎద్దడినివారణకు చర్యలు



ఏ.కొండూరు, మేజర్ న్యూస్: వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఇబ్బందులు గురి కాకుండా తాగునీటి ఎద్దడి చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ కోట పుల్లమ్మ అన్నారు. మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో శుక్రవారం కోదూరు రోడ్డు రామాలయం వద్ద సింగిల్ ఫేస్ విద్యుత్ మోటార్ మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తాగునీటి ఎద్దడికి ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారికి సకాలంలో తాగునీరు అందిస్తామన్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని విధాలుగా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోటా పుల్లారావు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మహిళలకు సాధికారత కల్పిస్తున్న

## అమెజాన్ ఇండియా ఎలివేట్ హర్

విజయవాడ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, అమెజాన్ ఇండియా 'అమెజాన్ ఎలివేట్ హర్ 2025'ను ఆచరిస్తోంది. ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ 'యాక్సిలరేట్ యాక్షన్'కు అనుబంధంగా మెంటర్‌షిప్, కెరీర్ అభివృద్ధి అవకాశాల ద్వారా మహిళలను శక్తివంతం చేసేందుకు ఈ కార్యక్రమం రూపొందింది. ఈ కార్యక్రమంలో కీలకమైన అంశమైన స్పీడ్ మెంటరింగ్ సెషన్ లో విభిన్న నేపథ్యాలకు చెందిన 100కు పైగా మహిళలు కెరీర్ వృద్ధి, నాయకత్వ అభివృద్ధి, వృత్తిపరంగా ముందుకు సాగడానికి విశ్వాసాన్ని పెంపొందించడంపై అమెజాన్ నాయకులతో దృష్టి సారించిన సంభాషణలలో పాల్గొన్నారు. గైడింగ్ లైట్: స్పాన్సర్‌షిప్, రెసిలెన్స్, ఎంపవరింగ్ ఉమెన్ టు రైజ్ అనే అంశంపై నిర్వహించిన ఆసక్తికరమైన చర్చలు ఈ కార్యక్రమానికి మరింత ఊతమిచ్చాయి. ఇందులో నటి, రచయిత్రి సోనాలి బింద్రే, అమెజాన్ ఇండియా, జపాన్, ఎమర్జింగ్ మార్కెట్స్‌లోని హెచ్ఆర్, పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ ఉపాధ్యక్షురాలు దీప్తి వర్మ పాల్గొన్నారు.

## వరల్డ్ ఓరల్ హెల్త్ డే క్యాంపెయిన్‌కు ముందు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పిన సెన్సోడైన్



విజయవాడ మేజర్ న్యూస్ : ప్రముఖ నోటి సంరక్షణ బ్రాండ్ సెన్సోడైన్, ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యంత ఎక్కువ దంత పరీక్ష పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పింది. మహా కుంభ్ 2025లో రికార్డు నెలకొల్పగా, ఈ ప్రయత్నంలో 27 వేల మందికి పైగా వ్యక్తులు దంత పరీక్షలు చేయించుకున్నారు. ఇది చురుకైన నోటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి భారతీయులకు అవగాహన కల్పించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. తన నిబద్ధతను మరింత ముందుకు తోడ్కొని వెళ్లేందుకు సెన్సోడైన్ కొత్తగా విడుదల చేసిన రూ. 20 ధరకు లభించే చిన్న టూత్‌పేస్ట్ ప్యాక్‌ను కూడా వితరణ చేసింది. వరల్డ్ ఓరల్ హెల్త్ డే క్యాంపెయిన్‌కు ముందు సెన్సోడైన్ నెలకొల్పిన ఈ రికార్డు ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ ప్రచారానికి నాంది పలికిందని హాలియన్ ఇండియా సబ్ కాంటినెంట్ ఓరల్ హెల్త్ కేటగిరీ లీడ్ కిష్టే సేథ్ పేర్కొన్నారు.

## క్యాస్ట్రోల్ ఇండియా తాజా ప్రచారంలో షారుఖ్ ఖాన్

విజయవాడ మేజర్ న్యూస్ : దేశంలోని ప్రముఖ లూబ్రికెంట్ తయారీదారు క్యాస్ట్రోల్ ఇండియా, తన ప్రధాన ద్విచక్ర వాహన ఇంజిన్ ఆయిల్ బ్రాండ్ అయిన క్యాస్ట్రోల్యాక్టివ్ పునఃప్రారంభానికి మద్దతుగా అధిక-ప్రభావ మార్కెటింగ్ ప్రచారాన్ని ఆవిష్కరించింది. ఇంజిన్ వేడెక్కకుండా అత్యుత్తమ మూడు రెట్ల రక్షణను అందించడానికి రూపొందించిన ఈ ఉత్పత్తి నవీకరణకు బ్రాండ్ అంబాసిడర్ షారుఖ్ ఖాన్ నటించిన బహుళ ఛానల్ ప్రచారం మద్దతు ఇస్తుంది. ఓగిల్వీ ఇండియా భావనతో, ఈ ప్రచారం భారతదేశం యొక్క తీవ్రమైన వేసవి వేడిని సృజనాత్మక హుక్‌గా ఆకర్షిస్తుంది. అధిక-అడ్రినలిన్ చేజ్ సీక్వెన్స్ ద్వారా క్యాస్ట్రోల్ యాక్టివ్ యొక్క స్థితిస్థాపకతను ప్రదర్శిస్తుంది. కొత్త క్యాస్ట్రోల్ యాక్టివ్ భారతదేశం అంతటా రిటైల్ అవుట్‌లెట్లు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉందని క్యాస్ట్రోల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ హెడ్ రోహిత్ తల్వార్ తెలిపారు.

## కోడూరులో చలివేంద్రం ఏర్పాటు



ఎ.కొండూరు మేజర్ న్యూస్ : ప్రజల దాహార్తిని తీర్చటానికి చలివేంద్రం ఏర్పాటు చేశామని సర్పంచ్ తెల్లూరి సురేష్ అన్నారు. మండలంలోని కోదూరు గ్రామంలో శుక్రవారం మంచినీటి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రోజు రోజుకు పెరుగుతున్న ఎండల వల్ల ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ఉండటానికి ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజు ఈ చలివేంద్రంలో చల్లటి తాగునీరు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వై చంద్రం మల్లయ్య పలువురు పాల్గొన్నారు.

## నేడే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కంచికచర్ల మార్చి 7 మేజర్ న్యూస్ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 8వ తేదీ శనివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు జరగనున్నట్లు ఎంపీడీవో శుక్రవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం వేడుకలు ప్రారంభమైన తర్వాత కుట్టు మిషన్ ట్రైనింగ్ తీసుకున్న ఎస్ సి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానకు ఎంపీపీ, జడ్పిటిసి, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు అందరి, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని ఎంపీడీవో తెలిపారు.

## నేటి నుండి స్వర్ణాంధ్ర విజన్ 2047 ఏపీ పి4 సర్వే

కంచికచర్ల మార్చి 7 మేజర్ న్యూస్ : మండలంలో గల 17 గ్రామ సచివాలయలలో స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా ఏపీ పి4 సర్వే 8 వ తేదీ శనివారం నుండి జరగనున్నట్లు ఎంపీడీవో శుక్రవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పేదరికంలో దిగువ స్థాయిలో ఉన్నటువంటి 20%శాతం కుటుంబాలను వెతికి వారి యొక్క స్థితిగతులు, ఆర్థిక ప్రమాణంలో వారిని ఎంచుకునేందుకుగాను 8తేదీ నుండి ప్రారంభమై 15వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. సచివాలయం పరిధిలో ఉన్నటువంటి అన్ని కుటుంబాలకు ఆయా సచివాలయ సిబ్బంది ద్వారా ఈ సర్వే జరుగుతుందన్నారు. ప్రజలు కూడా ఈ సర్వేలో భాగమై మీ యొక్క ఆర్థిక స్థితిగతులు జీవన ప్రమాణాలు పై అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చి విజన్ ఆంధ్ర 2047 లో భాగమవల్సిందిగా ఎంపీడీవో కోరారు.

## చీమలపాడులో చలివేంద్రం ఏర్పాటు




ఏ.కొండూరు, మేజర్ న్యూస్: చీమలపాడు గ్రామంలో భద్రాచలం విజయవాడ జాతీయ రహదారి పక్కన గల ఆర్టీసీ బస్సు నిలుపు ప్రదేశం వద్ద శుక్రవారం గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. రోజురోజుకు ఎండలు తీవ్రతరం అవుతుండటంతో ప్రజల దాహార్తిని తీర్చే విధంగా చల్లటి మంచినీటిని అందుబాటులో ఉంచుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. పాదచారులు, ప్రయాణికులు, ఆటో కార్మికులు, రిక్షా కార్మికులు, గ్రామ ప్రజలు మంచినీటి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లక్ష్మయ్య, ఆటో వర్కర్లు రిక్షా కార్మికులు ప్రయాణికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడిని కలసి సమస్యలు వివరించిన బొబ్బా



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నారై బొబ్బా గోవర్ధన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును శుక్రవారం కలిసి అవనిగడ్డ నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. నియోజకవర్గంలోని అవనిగడ్డ కోడూరు రహదారి, పామర్రు నుంచి కొడాలి మీదుగా చల్లపల్లి రహదారి సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైసీపీ హయాంలో ఈ రహదారుల పట్ల ఎలాంటి శ్రద్ధ చూపక పోవడంతో ఈ దుస్థితి తలెత్తిందని, ప్రభుత్వానికి ఈ సమస్యలు వివరించి పరిష్కారానికి సహకరించాలని గోవర్ధన్ కోరారు.. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి గోవర్ధన్ చేస్తున్న కృషిని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

## వైభవంగా అమ్మ భగవాన్ జన్మదిన వేడుకలు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : అమ్మ భగవాన్ జన్మదిన వేడుకలను అవనిగడ్డ రెండో వార్డ్ లోని డాక్టర్ కృష్ణమోహన్ గృహంలో వైభవంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మ భగవాన్ 76వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అమ్మ భగవాన్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి జన్మదిన కేకులను కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా 300 మంది భక్తులకు అన్న ప్రసాదాలను కృష్ణమోహన్ దంపతులు అందజేశారు. భక్తులు విరివిగా తరలివచ్చి అమ్మ భగవాన్ పాదాల వద్ద పుష్పాలు కానుకలు సమర్పించి వారి వారికి అన్ని రకాలుగా ఉపయోగపడేలా దీవించమని కోరుకున్నారు.

# పేద కుటుంబాల ఆర్థికస్థితి, జీవన ప్రమాణాల పెంపుదలకే పి4 సర్వే

### నేటి నుండి మండలంలో సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వే




గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు మండలములో ప్రతి గ్రామంలో పి4(పబ్లిక్, పీపుల్స్, ప్రైవేట్ పార్టనర్ షిప్) సర్వే మార్చి 8వతేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నదని ఎంపిడిఓ టి.విజయ సారధి తెలిపారు. పి4 సర్వే గురించి మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బంది అందరికీ అవగాహన, శిక్షణా కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి జి. రమేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి జి. రమేష్, ఎంపిడిఓ విజయసారధి, తహశీల్దార్ లోకరాజు లు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పేదరికంలో దిగువనవున్న కుటుంబాల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలను పెంచేందుకు వారి ఎంపిక నిమిత్తం పి4 సర్వేను ఎపి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. అలాగే మండలం లోని గ్రామ సచివాలయ, పంచాయతీ సిబ్బంది పి4 సర్వేయర్లుగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యుల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలపై 18 ప్రశ్నలతో రూపొందించిన ఆన్లైన్ యాప్ లో పి4 సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. పి4 సర్వే తీరుతెన్నులు, పాటించవలసిన విధానాలు మొదలగు వాటిపై ఎంపిడివో సారధి, కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, డిజిటల్ అసిస్టెంట్ అభినయ్ తదితరులు సర్వే సిబ్బందికి శిక్షణను, అవగాహనను కలుగచేస్తూ సర్వేలో ఇంటిలో అందుబాటులో వున్నారా, వుంటే వారి పేర్లు, హౌస్ హోల్డ్ ఆధార్ నెంబర్, సర్వేకు కుటుంబ సమ్మతి, ఆండ్రాయిడ్ ఫోను వుందా, వుంటే ఓటిపి వెరిఫికేషన్, మొత్తం కుటుంబ సభ్యులు, ఆధారపడిన పిల్లలు, వృద్ధుల వివరాలు, సంపాదనపరుల వివరాలు, ప్రభుత్వ ఉద్యోగం వుంటే వివరాలు, ఐటి రిటర్న్ దాఖలు వివరాలు, ఇంటి స్థితి పూరి/పెంకు/రేకు/డాబానా, బ్యాంకు అక్కౌంట్ వుందా, ఎక్కడైనా ఆస్తులున్నాయా, నాలుగు, రెండు చక్రాల వాహన వివరాలు, కరెంటు కనెక్షన్, త్రాగునీటి స్థితి (ఇంటి/ ప్రజా కుళాయి, గొట్టపు/బోరు/తవ్విన బావి, ట్యాంకర్/బాటిల్ వాటర్), ఆస్తుల వివరాలు(ల్యాప్టాప్, కంప్యూటర్, టివి, ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, ఎసి ), ఇంధన స్థితి(ఎల్పీజి గ్యాస్, వంట చెరకు) వివరాలతో అందుబాటులో వున్న కుటుంబ సభ్యుని బయోమెట్రిక్ ధృవీకరణ తో సర్వే పూర్తవుతుందని తెలిపారు. అదేవిధంగా సర్వేకు ముందు ఇంటి సభ్యులకు ప్రాముఖ్యంగా తెలియపరచవలసిన విషయాలను వివరిస్తూ ఈ పి4 సర్వే ఏపథక ప్రయోజనాలను ప్రభావితం చేయదని, గృహ వినియోగ నిర్వహణ సర్వే మాత్రమేనని, ఇంటి అవసరాలకు ప్రైవేటు రంగంతో ప్రత్యేక ప్రాజెక్టులు అమలు చేయబడతాయని, అందుకు ప్రభుత్వం సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించేందుకు ఖచ్చితమైన వివరాలతో సర్వేకు సహకరించాలని కుటుంబ సభ్యులను కోరుతూ సర్వే ప్రారంభించాలని, ఒకవేళ సర్వేకు నిరాకరిస్తే సర్వే సిబ్బంది ధృవీకరణతో "నిరాకరణ" ఆప్షన్ ఎంపిక చేయాలని తెలిపారు. పి4 శిక్షణ, అవగాహన కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ ఇమ్రాన్, ఎంఇఓలు జగన్మోహనరావు, గోపాలరావులు, పిఆర్ ఏఇ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, పంచాయతీ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# కమిషనర్ రమణ బాబు ఆధ్వర్యంలో సర్వేపై శిక్షణ నిర్వహణ



నందిగామ, మార్చి 7, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్ సర్వే లో భాగముగా నందిగామ పట్టణములో సర్వే చేయు నిమిత్తము నందిగామ పురపాలక సంఘ కమీషనర్ ఇ.వి.రమణ బాబు వారి ఆధ్వర్యములో జిల్లా గణాంక అధికారి అయిన ప్రసాద్ శుక్రవారం బాబు జగ్జీవన్ రాం భవనంలో సచివాలయ సిబ్బంది అందరికీ శిక్షణా కార్యక్రమము నిర్వహించారు.సదరు శిక్షణా కార్యక్రమంలో సర్వేకు సంబంధించి పట్టణములో గల ప్రతి ఇంటికి సర్వే చేసి గృహములో గల జనాభా యొక్క వివరములు సేకరించి వారి యొక్క ఆర్థిక పరిస్థితి ని అంచనా వేసి ప్రభుత్వం వారు ప్రజలకు ప్రైవేట్ రంగముల నుండి మెరుగైన సహాయంను అందించే ప్రక్రియ అని ప్రతి గృహములో నివసించు జనాభా కు వివరించుటయే ఈ సర్వే యొక్క ప్రధాన లక్ష్యము అని ఆదేవిధముగా ఈ సర్వే చేయుట వలన ప్రజలకు ప్రభుత్వ పథకములపై ఎటువంటి ప్రభావము చూపబడదు అని సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యము గురించి శిక్షణ పై నిర్వహించారు. సదరు శిక్షణా కార్యక్రమములో కమీషనర్ వారితో పాటు కార్యాలయంలో సచివాలయములకు నోడల్ అధికారులుగా నియమించిన సిబ్బంది, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ అయిన ఎ.సత్యవతి, మెప్మా విభాగ సిబ్బంది, సచివాలయముల సిబ్బంది పాల్గొనినారని తెలియచేయడమైనది. అదేవిధంగా ప్రభుత్వం వారు చేపట్టిన సర్వేల యందు సచివాలయ సిబ్బందికి ప్రజలందరూ కూడా సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# సమన్యాయం సమాన అవకాశాల కోసం పోరాడదాం

### గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




గుడ్లవల్లేరు మేజర్ న్యూస్: స్థానిక గుడ్లవల్లేరులోని వి.వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి. నాగలక్ష్మి, మేనేజింగ్ డైరెక్టర్, ఐ యమ్ ఐ యస్ ఫోర్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ నుండి విచ్చేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళల సమర్థతను, సేవలను, విజయాలను గుర్తించు దానికి జరుపుకుంటున్నామని తెలిపారు. ముఖ్య అతిథి డాక్టర్ వి. నాగలక్ష్మి మాట్లాడుతూ సమానత్వం కోసం పోరాటాలు చేసేకన్నా, సమన్యాయం, సమాన అవకాశాల కోసం చేయాలని కోరారు. స్త్రీలు ఇంకా కాన్ని రంగాలలో ముందుకు రావడానికి సంకోచిస్తున్నారని వారు మరింత ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో విజయం సాధించాలని కోరారు. మహిళలు అయిన పురుషులు అయిన ఒకరి మీద ఒకరు ఆధారపడ కుండా ఒకరి అవసరాన్ని మరొకరు తీర్చుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. ఈ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఏ. సాయి ధాత్రి, కె. పరిమళలను సత్కరించారు. చివరగా ముఖ్య అతిధికి మెమెంటో బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావుతో పాటు పలు ఉమెన్ ఎంపవర్మెంట్ గ్రీవియన్స్ సెల్ చైర్ పర్సన్ కె. పరిమళ అధ్యాపకులు డాక్టర్ ఎస్కే అమీనాబీ, డాక్టర్ పి. రవీష, డాక్టర్ టి.ప్రశాంతి, డాక్టర్ ఏ. సాయిధాత్రి, డాక్టర్ టి.బాలకృష్ణ, బి.సత్యశ్రీ, టి.శ్రావణి, వివిఎల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ సాయిధాత్రి, డాక్టర్ వి.రజని తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త సేకరణ



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమం నిర్వహణలో తడి పొడి చెత్త సేకరణను జిల్లా బీసీ సంక్షేమ అధికారి, మండల ప్రత్యేక అధికారి జి రమేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని అంగలూరు పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న తడి, పొడి చెత్తల సేకరణ విధానాన్ని పరిశీలించి, సిబ్బంది, మహిళలకు తడి, పొడి చెత్తలను వేరువేరుగా అందించవలసిన విధానాన్ని, ఉపయోగాలను వివరిస్తూ అవగాహన చేసారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. విజయ సారధి, అంగలూరు పంచాయతీ కార్యదర్శి వి. ఎలీషారావు, గుడ్లవల్లేరు కార్యదర్శి ఏజెఎల్ నరసింహారావు, మహిళా పోలీసు పల్లవి, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, గ్రామ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తప్పిదాలు.. లోపాలు లేకుండా రీ సర్వే నిర్వహించాలి



**మోపిదేవి మేజర్ న్యూస్ :** ఎటువంటి తప్పిదాలు, లోపాలకు తావు లేకుండా రీ సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మోపిదేవి మండలంలోని కోసూరువారిపాలెం శివారు ఉత్తర చిరువోలు లంక గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో స్వాతితో కలిసి కలెక్టర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న రీ సర్వే ను స్వయంగా పరిశీలించారు. తొలుత గ్రామ సచివాలయంలో స్థానిక అధికారులతో రీ సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.రీ సర్వే ప్రక్రియలోని భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్) పనులు ఏ మేరకు జరుగుతున్నాయో తనిఖీ చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కొంత మంది అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ కు తమ విన్నపాలను విన్నవించుకున్నారు. కోసూరువారిపాలెం గ్రామ పంచాయతీని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోసూరు నాగమల్లేశ్వరరావు కలెక్టర్ ను కోరారు. గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ భవనానికి మరమ్మత్తులు చేయాలని పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కోసూరు రామాంజనేయులు కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా మోపిదేవిలో రైతు బజార్ ను రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అదే గ్రామానికి చెందిన నాగరాజు అనే రైతు రీ సర్వేలో స్థానిక అధికారుల వలన తనకు అన్యాయం జరిగిందంటూ కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు. దీనితో కలెక్టర్ స్వయంగా ఉత్తర చిరువోలు లంక గ్రామ రెవెన్యూ పరిధిలోని నాగరాజు పొలం వద్దకు వెళ్లి రీ సర్వే చేయించారు.భూ రికార్డుల సర్వే ఏడి ఎం జోషిలా, తహసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, డిటి తిమ్మన వాణి, ఆర్.ఐ మోపిదేవి శ్రీనివాసరావు, సర్వేయర్లు రామకృష్ణ, హంపి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు జిల్లా కలెక్టర్కు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ స్వామివారి నాగ పుట్టలో పాలు పోసి, నాగపుట్ట పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో కలెక్టర్ను ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికారు. అనంతరం కలెక్టర్ ఆలయంలో భోజనం చేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద రావు, బందరు ఆర్డిఓ కే స్వాతి తదితరులు కలెక్టర్తో పాటు ఉన్నారు.

## ఇంటింటి సర్వేను విజయవంతం చేయండి



**పమిడిముక్కల మార్చి 7 మేజర్ న్యూస్ :** ఈనెల 8వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎండిఓ దేవరపల్లి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పమిడిముక్కలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వేను ఎటువంటి అవకతవకలు లేకుండా సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చేసే ఈ సర్వేలో ప్రజల ఆర్థిక పరిస్థితిని ఎటువంటి అవకతవకలు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సర్వేకు శిక్షణ పొందిన డిజిటల్ అసిస్టెంట్లు సమాచారం సేకరించే విధానాన్ని వివరించారు.

## భావితరాలకు దివిసీమ వైభవం తెలియజేయాల్సిన బాధ్యత మనందరిదీ..




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ ఆధ్యాత్మిక చారిత్రక వైభవం భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో దివిసీమ వైభవం డాక్యుమెంటరీని వెంకట్రామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యమైన దివిసీమలో ఎంతో చరిత్ర ప్రఖ్యాతి కలిగిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయన్నారు. ఆంధ్రుల తొలి రాజధానిగా భాసిల్లిన ఆంధ్ర మహా విష్ణువు వెలసిన పుణ్యక్షేత్రం, శ్రీకృష్ణ దేవరాయల ప్రభువు ఆముక్త మాల్యద గ్రంధ రచన చేసిన విశిష్ట క్షేత్రం ఘంటసాల మండలం శ్రీకాకుళం దేవస్థానం, తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధి గాంచిన మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం, నరకాసుర సంహార క్షేత్రంగా చరిత్ర ప్రఖ్యాతి గాంచిన చల్లపల్లి మండలం నడకుదురులోని శ్రీ పృథ్వీశ్వర స్వామి దేవస్థానం, దక్షిణ కాశీగా భాసులుతున్న మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లిలోని శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి దేవస్థానం, దేవతలు నిర్మించిన దేవాలయంగా గుర్తింపు కలిగిన కోడూరు మండలం హంసలదీవిలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంతో పాటు ఇంకా మరెన్నో పుణ్యక్షేత్రాల వైభవం, నియోజవర్గంలోని ప్రాచీన బౌద్ధ క్షేత్రం ఘంటసాల గ్రామ బౌద్ధ చరిత్ర, ఇదే గ్రామంలో ఏకశిలపై పార్వతీ పరమేశ్వరులు వెలసిన శ్రీ జలధీశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాముఖ్యత, ఇంకా మరెన్నో ప్రాచీన చారిత్రక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన క్షేత్రాలు ఉన్నాయన్నారు. వాటి ప్రాశస్త్యం నేటితరానికి తెలిసేలా అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు మేరకు డాక్యుమెంటరీలు రూపొందిస్తున్న యువతను అభినందించారు. నేటితరానికి సులువుగా చేరుకునే విధానంలో డ్రోన్ కెమెరా విజువల్స్, క్షేత్ర పండితుల సవివరణాత్మక సందేశంతో డాక్యుమెంటరీ రూపొందిస్తున్న యువకులను అభినందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఐటీ కో ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, జనసేన పార్టీ చల్లపల్లి టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, పార్టీ నాయకులు భోగిరెడ్డి బుజ్జిబాబు, బండ్రెడ్డి హరి, తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి వాహనాల తనిఖీ

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలం పోలీసులు అర్ధరాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్ఐ చంటిబాబు ఆధ్వర్యంలో సిబ్బంది మల్లాయపాలెం రైల్వే గేటు వద్ద అర్ధరాత్రి ఒంటిగంటకు వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ వాహనాలలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలపై తనిఖీలు చేపట్టామని, అలాగే వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు పరిశీలించామని తెలిపారు. వాహన చోదకులు అన్నిరకాల పత్రాలతో ప్రయాణాలు సాగించాలని ఎస్ఐ సూచించారు.

## అగ్నిప్రమాద బాధితులకు మైత్రీ ఫౌండేషన్ సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక మూడు స్తంభాల సెంటర్ దగ్గరలో నిన్న మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా 3 కుటుంబాలు రోడ్డున పడిన విషయం తెలుసుకున్న మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు 24 గంటలు కూడా గడవక ముందే తక్షణమే వారికి సాయం చేయాలనే ఉద్దేశంతో శుక్రవారం ఉదయం బాధిత కుటుంబాలకు 2 నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు సుమారు 15,000 రూపాయిలు వితరణ చేయడం జరిగింది. బందరు ట్రాఫిక్ ఎస్ ఐ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సదరు నిత్యావసర సరుకులు బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,మైత్రీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు గత కొంతకాలంగా చూస్తున్నానని చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని, అగ్నిప్రమాదం జరిగిన 24 గంటలు కూడా గడవక ముందే సాయం చేయడం అనేది చాలా గొప్ప విషయం అని ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్ కార్యదర్శి రాధ కృష్ణ సభ్యులు వక్కంటి రమాదేవి, అనిల్, నిరంజన్ రావు,అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆల్కాట్ జాతీయ దివ్యజ్ఞాన సమాజం సమావేశానికి మచిలీపట్నం సభ్యుని ఎంపిక




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆల్కాట్ దివ్యజ్ఞాన సమాజం జాతీయ స్థాయి101వ సమావేశాలు మార్చి 26 నుండి 29 వరకు మద్రాస్ అడయార్ లోని కేంద్ర కార్యాలయంలో జరుగుతుందని, రాష్ట్ర స్థాయి సమావేశాలు మార్చి 21 నుండి 23 వరకు నెల్లూరులో ఏర్పాటు చేయడం జరిగిందని మచిలీపట్నం ఆల్కాట్ దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షులు న్యాయవాదిలంకిశెట్టి బాలాజీ తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం ఈడేపల్లి దివ్యజ్ఞాన సమాజం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి బాలాజీ అధ్యక్షత వహించారు.. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఎందరో మేధావులను రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో సమావేశపరిచి అద్భుతమైన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు బాలాజీ తెలియజేశారు. మద్రాస్ అడయార్లో జాతీయ స్థాయిలో జరిగే సమావేశానికి సౌత్ ఇండియా ఫెడరేషన్ తరపున మచిలీపట్నానికి చెందిన హిందూ కాలేజీ విశ్రాంత అధ్యాపకులు అధ్యాప కులు సవరం వెంకటేశ్వరరావు ఎంపిక కావడం మచిలీపట్నానికి గర్వకారణం అని అన్నారు. 138 సంవత్సరాలు కలిగిన చరిత్ర కలిగిన మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం గతంలో ఆరుసార్లు రాష్ట్ర స్థాయి సమావేశాలు మచిలీప ట్నంలో ఏర్పాటు చేయడం జరిగిందని బాలాజీ తెలియజేశారు. సమాజం గౌరవ అధ్యక్షులు ప్రముఖ ఆడిటర్ అప్పాజీ మాట్లాడుతూ ఎందరో మహాను భావులు నడిచిన నేల మచిలీపట్నం అని ఈ పుణ్య భూమిలో నీరు భూమి పవిత్రమైందని అన్నారు. ఎందరో మేధావులు 135 సంవత్సరాలుగా మచిలీప ట్నం ఆల్కాట్ సమాజాన్ని నడిపిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. రాబోయే రోజుల్లో సమాజంలో మంచిని యువతరానికి అందించడంలో నైతిక విలువలు పెంపొందించడంలో మచిలీపట్నం ఆల్కాట్ దివిజ్ఞాన సమాజం పలు కార్యక్రమాలు రూపొందిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాజం కార్యదర్శి కొత్తగుండు రమేష్ కోశాధికారి సత్యనారాయణ సీనియర్ సభ్యులు సవరం వెంకటేశ్వరరావు న్యాయవాది గుడిసేవ మురళీధర్, డాక్టర్ ఉడత్తు శ్రీనివాస్ మద్దూరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సమావేశం పోస్టర్లను ఆవిష్కరించారు.

## జిల్లా కలెక్టర్ను కలిసిన డీఆర్డీఏ పిడి,వై.హరిహర నాథ్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం కలెక్టర్ వారి బంగ్లాలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని నూతన డిఆర్డిఎ పిడి వై.హరిహర నాథ్ ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ నుండి కృష్ణాజిల్లా డిఆర్డిఏ పిడిగా బదిలీపై వచ్చిన హరిహర నా మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

# మహిళలు మహారాణులు

**విజయవాడ మేజర్ న్యూస్ :** మహిళలు...మగవాడు చేసుకొస్తే వండి పెట్టడం, మగవానికి సకలోప చర్యలు చేయడం, పిల్లల్ని కనడం, వారిని పెంచి పోషించడం... వారు ఎవరిని చేసుకోవాలో తల్లిదండ్రులు నిశ్చయిం చాల్సిందే. జీవిత గమనంలో భర్తను కోల్పోతే వారి పుట్టుక నుంచి వచ్చిన బొట్టు, గాజులతో సహా, తానూ తన భర్త కట్టెలలో కాల్చివేయబడే సమాజం నుంచి సంఘ సంస్కర్తల, లౌకిక, హేతుబద్ధ వాదులు, మహిళా ఉద్యమాల ద్వారా మహిళల జీవితంలో కొంత మేరకు మార్పులు వచ్చాయి. మహిళలూ మనుషులే, వారికీ మన సుండీ, వారికీ యిష్టా యిష్టాలూ ఉంటాయి, వారి పుట్టు కతో వచ్చినది, వారు చచ్చేంత వరకు ఉండాల్సిందే. అవి వారి భర్త మరణించాడని, వారు యింకనూ మామూలు ఆడవాళ్ళుగా బ్రతకకూడదని నుదిటిన బొట్టు, చేతికి గాజులు, మామూలుగా వేసుకొనే బట్టలు వేసుకొన కూడదు అనే హద్దుల నుంచి మహిళ తనకు ఇష్టం వచ్చి న వారిని కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా వివాహం చేసుకొనవచ్చును. అలా చేసుకొన్న భర్త ప్రవర్త న బాగోలేకపోతే విడాకులు తీసుకొన వచ్చును, అలా విడాకులు తీసుకున్న మహిళకు జీవనోపాధి లేకపోతే భర్త ఆదాయం లోనుంచి జీవన భృతిని (మనోవర్తి) కోరవ చ్చును, మరలా పునర్: వివాహం చేసుకొనే వెసులుబాటు వరకు మహిళల ప్రస్థానం కొనసాగింది. నేటి ఆధునిక సమాజంలో ప్రతి వస్తువు మనీతో కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిదీ కొనడం అంటే ప్రతిదానికీ మనీ చెల్లించవలసినదే. మరి వీటన్నిటికీ ఇంట్లో మగవాడు తీసుకొస్తే సరిపోతుందా..? నేటికీ మన భారతదేశంలో సగం మందికి సొంతింటి కల కలగానే మిగిలిపోయింది. వచ్చిన ఆదాయంలో చిల్లర సరుకులు, పప్పు దినుసులు, మరో ప్రక్క అత్యంత ఎక్కువ భాగం పిల్లల చదువులకు ఖర్చు పెడుతున్నారు. దీంతో నేటి సమాజంలో భర్తలతో పాటు భార్యకూడా కుటుంబ బాధ్యతలలో పాలుపంచు కోవలసిన అవసరం ఏర్పడింది. మరి అవసరాన్ని బట్టి మహిళలకు గవర్నమెంటు వారి ఉద్యోగాలు కల్పిం చట్లేదు. దేశంలో మహిళలమీద జరుగుతున్న దాడులలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది. దీనికి ప్రధాన కారణం మహిళలపై మగవారికి ఉన్న అభిప్రాయం., వారి ఆలోచనలను మార్పు చేయకుండా ఎన్ని చట్టాలు, ఎన్ని శిక్షలు అమలు పర్చినా ప్రయోజనం శూన్యం. మహిళల మీద రోజు రోజుకూ దాడులు పెరుగుతున్నా... వాటికి పేపర్లలో ఖండనలు మినహా ఆచరణలో వాటి పరిష్కారాలు వెతకకుండా ఉంచటమంటే యీ వ్యవస్థను (జరుగుతున్న పరిణామాలను) యథా విధిగా కొనసాగిం చడమే. నేడు జరుగుతున్న దాడులు ఇళ్ళు మొదలుకొని సినిమా థియేటర్లు, పార్కులు, క్లబ్బులు, పని ప్రదేశాలు మొదలుకొని దేవాలయాల్లో కూడా జరుగుతున్నది. ఘటనలకు, పేదరికానికి...గత జన్మలో చేసిన పాపమే అని చెప్తూ.... జరిగిన నేరానికి సరైన శిక్ష పడకుండా దోషుల ప్రక్క కొమ్ముకాస్తూ.. ఈ జన్మలో మహిళలపై దాడులకు పరోక్షంగా సహకరిస్తున్న వారికి అసలు మరు జన్మ ఉంటుందో ఉండదో. మహిళ అర్ధరాత్రి ఒంటరిగా, స్వేచ్ఛగా తిరిగిన నాడే మనకు నిజమైన స్వాతంత్ర్యం అన్న మహాత్మాగాంధీ కల కలగానే మిగిలింది. అర్ధరాత్రి కాదు పట్టపగలే మహిళకు రక్షణ కరువయ్యింది. మరో ప్రక్క పాశ్చాత్య సంస్కృతి, వాడుతున్న బట్టల వల్ల నేడు మహిళలమీద దాడులు పెరిగాయి అన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ వాఖ్యలు మహిళలమీద జరుగుతున్న ఘటనలకు దుస్తులను, వేషధారణను నిందిస్తూ పరోక్షంగా మహిళలపై జరిగే దాడులు కొనసా గుతాయి, వాటికి పరిష్కారాలు లేవు అని సందేశమి చ్చారు. రావూరి శ్రీలక్ష్మి, ఆయేషా మీరా, నిర్భయ వంటి ఘటనలు జరిగినవి అని సమాజానికి తెలిసినవంటే ఆ ఘటనలలో బాధితులు మరణించడం, లేక పూర్తిగా నష్ట పోతేనే అవి వెలుగులోకి వస్తున్నాయి. కారణం విషయం తెలిస్తే సమాజం తనను చిన్న చూపు చూస్తుందనే ఉద్దేశ జరిగిన సంఘటనలను భరిస్తూ ఊరుకుంటుంది. వారి కుటుంబాలు కూడా ఇదే నిర్ణయ ఉంటున్నాయి. స్థానిక పోలీస్టేషన్లలో తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకోవడా నికి కొన్ని పోలీస్టేషన్లలో మహిళా పోలీసులు లేరు. నేటి యువతమీద సినిమాల ప్రభావం బాగా ఉంది. నేటి కా లంలో ప్రతి మనీతో ముడిపడినట్టు సినిమాలు కూడా యువతను పెడద్రోవ పట్టిస్తుంది. సినిమాల్లో కథ, సారాంశంతో ప్రమేయం లేకుండా మంచి హీరోయిన్, హీరో ఉంటే చాలు, ఒక క్లబ్ డ్యాన్స్, హీరోయిన్ను విలన్ కిడ్నాప్ చేస్తాడు. మరలా ఆమెను హీరో రక్షించి, పెళ్ళి చేసుకుంటాడు. ఈ రెండు గంటల సినిమాలో హీరో, హీరోయిన్ వాడుతున్న బట్టలు, బైక్లు, సెల్ఫోన్లు సామాన్య ప్రజలు కొనలేనివి, మరీ ముఖ్యంగా చెప్పాలంటే అబ్బాయి... అమ్మాయి వెంట.. అమ్మాయి అబ్బాయి వెం ట తిరగటమే చూపిస్తారు గానీ, వాటి వల్ల మన సమా జానికి హాని జరుగుతుందని గమనించట్లేదు. బహుశా వారి ఆలోచన అలా ఉండదేమో, నేడు దేశంలో నూటికి 70శాతం వరకు యువకులు ఉన్నారు. వచ్చే సినిమాలన్నీ వీరి కోసమే. మరి ఇదే యువత తల్లులు, తండ్రులు, తాతయ్యలు, బొమ్మలు అయిన తరువాత మన సినిమా వారు తల్లిదండ్రులు, ముసలి వాళ్ళ సినిమాలు తీస్తారేమో చూడాలి. మరి ఈ యువత క్లైమాక్స్లో వచ్చిన సారాం శాన్ని తీసుకొనకుండా అమ్మాయిని బైక్ మీద ఎలా ఎక్కిం చుకోవాలి, అమ్మాయిని ఎలా లైన్లో పెట్టాలి అనేది పర మార్థంగా తీసుకుంటున్నారు. ప్రత్యేకించి సినిమాల్లో అర్ధ నగ్నమైన డ్రస్సులు వేస్తూ యువతను రెచ్చగొడుతున్నారు. నేడు మహిళలమీద జరుగుతున్న దాడులకు సినిమాల ప్రభావంకూడా ఉందని ఒప్పుకోవలసిందే. వ్యవసాయం మీద ఆధారపడి ఉమ్మడి కుటుంబాలుగా ఉన్న గ్రామా ల్లోనే మహిళలకు రక్షణ లేదు.. ఇక సమాజ పరిణామ క్రమంలో భూస్వామ్య వ్యవస్థ విచ్ఛిన్నం అవుతూ పారిశ్రామిక రంగం, సేవా రంగాలు అభివృద్ధి అవుతూ.. సమాజం చిన్న చిన్న కుటుంబాలుగా తయారవుతుంది. ఉద్యోగాల కోసం ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. ఉమ్మడి కుటుంబాలలో పిల్లలపై ఉండే శ్రద్ధ, చిన్న చిన్న కుటుంబాలలో ఉండదు. తల్లి వారితో తల్లి ఒక ఫ్యాక్టరీకి, తండ్రి ఒక షాపుకు వెళ్ళి పని చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో పిల్లలు సినిమాలతో, టి.వి.లు, నెట్లతో సహవాసం పెరుగు తుంది. ప్రతి కుటుంబం తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెడితే రాబోయే రోజులలోనన్నా సమాజం బాగుపడత దేమో చూడాలి.

**మహిళలమీద జరుగుతున్న దాడులకు పరిష్కారాలు**

1.మహిళలమీద హత్యాయత్నానికి పాల్పడిన వారిని బేషరతుగా శిక్షించాలి. దీనికి అధికార ప్రతిపక్ష, భందు ప్రీతి ఉండకూడదు. 2. సమాజంలో విప్లవకరమైన మార్పులు తీసుకురావడంలో విద్య ప్రథమ స్థానం. కానీ విద్య నేడు అంగడి సరుకుగా మారింది. ఎంత డబ్బు ఉంటే అంత వరకే చదువు అన్న చందంగా విద్యా వ్యవస్థ మారింది. విద్యా వ్యవస్థను ప్రభుత్వమే నిర్వహిస్తూ, మహిళలకు ప్రత్యేక కోటాలో విద్యను అభ్యసించేట్లు చేయాలి. 3. సినిమాలలో వస్తున్న అశ్లీలత, అర్ధనగ్న ప్రదర్శనలను ఆపాలి. 4. సెన్సార్ బోర్డ్ స్వతంత్ర ప్రతిపత్తిగా పని చేయాలి. ప్రతి పోలీస్టేషన్లో మహిళా పోలీసులను నియమించాలి. 5. మహిళలు శాస్త్రీయ ఆలోచనను కలిగి యుండాలి. ప్రతి దానికి కర్మే ఫలి అని సరిపెట్టకుండా మనం ఏం చేస్తున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. 6. మహిళా సర్పంచ్లు, ప్రజా ప్రతిని ధులు వారి సీట్లలో వారే కూర్చోవాలి.. అప్పుడే మహిళా జాతికి గౌరవం ఉంటుంది. 7. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ ఉండాలి. ఆర్థిక స్వేచ్ఛ ఉంటేనే వారి సమస్యల మీద వారు స్పందించడానికి, ప్రతిఘటించ డానికి అవకాశం ఉంటుంది. మార్చి 08వ తేదీ ఉపన్యాసాలతో ఆడ వారిని ఆకాశంతో పోల్చి మిగతా రోజులలో ద్వితీ య శ్రేణి గా చూడకుండా రోజు వారి దినచర్యలో పై విష యాలను గమనంలో వుంచుకొని జీవనం సాగించాలి.



చొప్పర రాము, ఎనలిస్ట్

# విద్యుత్ శాఖ విజిలెన్స్ తనిఖీలు

**297 సర్వీసులకు రూ.7.74 లక్షల అదనపు ఛార్జీల విధింపు 15 రోజుల్లోగా బిల్లులు చెల్లించకుంటే సర్ ఛార్జీలు చెల్లించాలి**



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** విద్యుత్శాఖ విజిలెన్స్ తనిఖీలు శుక్రవారం చల్లపల్లి మండలంలో జరిగాయి. విద్యుత్ శాఖ ఉయ్యూరు ఈఈ డి.కృష్ణానాయక్, డీపీఈ విజిలెన్స్ ఈఈ సిహెచ్. వాసుల ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం లక్ష్మీపురం సెక్షన్ పరిధిలో 32 బృందాలు తనిఖీల్లో పాల్గొన్నాయి. గృహ, వ్యాపార సముదాయాలకు సంబంధించి 2086 సర్వీసులను తనిఖీచేసి 297 సర్వీసులకు అదనపు లోడు కింద రూ.7.74లక్షల అదనపు ఛార్జీలను విధించినట్లు ఈఈ కృష్ణానాయక్ తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణమండలి 50శాతం రాయితీ ఇస్తున్నట్లు ఈఈ తెలియచేశారు. ఈ రాయితీ మార్చి 1 నుంచి జూన్ 30 వరకు ఏపీసీపీడీసీఎల్ వెబ్సైట్లో గానీ, మీసేవ కేంద్రంలో గాని, విద్యుత్ ఉపకేంద్రంలోని అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ స్కీంనందు ఒక కిలోవాట్కు డెవలప్మెంట్ ఛార్జీలు రెండు వేల రూపాయలకు బదులుగా వెయ్యి రూపాయలు కడితే సరిపోతుందని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ బిల్లులు చెల్లించుటకు గడువు 15 రోజులు మాత్రమేనని, బిల్లు ఇచ్చిన 15 రోజుల లోపల బిల్లు చెల్లించని యెడల తదుపరి నెలలో సర్చార్జి విధించబడుతుందని వినియోగదారులు గమనించాలని కోరారు. విద్యుత్ బిల్లు మొత్తము, గడువు తేదీ తదితర సమాచారం సందేశాల రూపంలో పంపుట కొరకు మీ సర్వీసు జతపరిచిన మీ మొబైల్ నంబరు సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొబైల్ నెంబరు తప్పుగా ఉంటే విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. వినియోగదారులు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి మెరుగైన విద్యుత్ సేవలు అందించుటకు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి డిప్యూటీ ఈఈ పి.శివనాగేశ్వరరావు, అవనిగడ్డ, ఉయ్యూరు డిప్యూటీ ఈఈలు ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, జి. హేమకుమార్, డీపీఈ విజిలెన్స్ డీఈ జి. లక్ష్మీనారాయణ, ఉయ్యూరు డివిజన్లోని అన్ని సెక్షన్ల ఏఈలు, జేఈలు, ఎల్ఎలు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులను ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరించడం దారుణం

**రామాపురంలోని భూమి కోడు డ్రెన్ వద్ద స్థానిక రైతులతో కలిసి టిడిపి నేతల ఆందోళన**





**నందివాడ, మేజర్ న్యూస్:** మండలానికి ఆక్వా రంగం ఆక్సిజన్ లాంటిదని, అలాంటి ఆక్వా రైతులను కావాలనే కొందరు కక్షపూరితంగా ఇబ్బందులు పెట్టడం సరికాదని నందివాడ మండల టిడిపి నాయకులు ఖండించారు. మండలంలోని రామాపురం భూమి కోడు డ్రెన్ పరివాహక ఆక్వా రైతు నాగబాబుకు టిడిపి నాయకులు, రామాపురం, తుమ్మలపల్లి గ్రామాల రైతులు మద్దతుగా భూమి కోడు డ్రెన్ వద్ద శుక్రవారం ఉదయం రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసి చైర్మన్ యార్లగడ్డ రవి మాట్లాడుతూ డ్రెన్ పై నాగబాబు అనే ఆక్వా రైతు ఎవ్వరికి ఇబ్బంది కలగకుండా తూములు ఏర్పాటు చేస్తే, దీనిని కొందరు రాజకీయాలు చేయదానికి ఆయన ఖండించారు.గత ఐదు సంవత్సరాలుగా డ్రెన్లను ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వంలో డ్రెన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు.నా పరిధిలోని 4 డ్రెన్లలో కిక్కిస, తూడు, కాడ తొలగింపు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలియజేశారు. అలాంటిది ఎవరికి ఇబ్బంది కలగకుండా, ప్రవాహానికి ఆటంకం లేకుండా ఆక్వా రైతు డ్రెన్ లో తూములు ఏర్పాటు చేస్తే విమర్శించడం సరికాదని హితవు పలికారు. రామాపురం మాజీ సర్పంచ్ అందుగుల యేసు పాదం మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా రైతు నాగబాబు స్థానికంగా ఆక్వా సాగు చేస్తున్నారని, వరదలు వచ్చినప్పుడు స్థానికులకు నష్టం కలగకుండా ఆయన ఎంతో కృషి చేస్తారని, అలాంటి ఆక్వా రైతును కొందరు బెదిరించడం సరికాదన్నారు. స్థానికంగా ఉండే తనలాంటి చిన్న కారు రైతులు నేడు ఆక్వా సాగు చేసే పరిస్థితి లేదని, ఎంతో నమ్మకంతో దశాబ్దాలుగా సాగు చేస్తున్న వ్యక్తులను బెదిరిస్తే వందలాదిమంది నష్టపోతారని, రాజకీయాలు మంచి కోసం చేయాలి తప్ప పదిమందికి నష్టం చేసేలా కాదని ఏసుపాదం పేర్కొన్నారు. తుమ్మలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాదం సాంబశివరావు మాట్లాడుతూ తుమ్మలపల్లి, రామాపురం పరిధిలో సుమారు 600 ఎకరాలు వృధా నీటిని ఈ డ్రెన్ ద్వారా బయటకు వదులుతారు అన్నారు. ఈ డ్రెన్ పరివాహక ప్రాంతాల్లో ప్రభుత్వమే మూడు వరసల తూములు వెడల్పు చేసిందని, అలాంటి డ్రెన్ లో రైతు నాలుగు వరసల తూములు ఏర్పాటు చేయడం వల్ల ప్రవాహానికి ఎటువంటి ఆటంకం ఉండదని ఆయన స్పష్టం చేశారు. అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో తూములు ఏర్పాటు చేస్తే, కక్షపూరితంగా అభ్యంతరం వ్యక్తం చేయడం సరికాదన్నారు. ఆక్వా రైతు సోదరుడు గాదిరాజు రామకృష్ణరాజు మాట్లాడుతూ తాము మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో ఆక్వా సాగు చేస్తున్నామని రైతులకు ఇబ్బంది కలిగించేటువంటి కార్యక్రమాలు తాము ఎన్నడూ చేయమన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన తూముల కంటే అధికంగా, ప్రవాహానికి అడ్డం లేకుండా తాము తూములు ఏర్పాటు చేశామన్నారు.పరివాహక రైతులకు అభ్యంతరం అయితే తాము తీసేయడానికి సిద్ధంగా ఉన్నామని రైతు రామకృష్ణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, తుమ్మలపల్లి రామాపురం గ్రామానికి చెందిన ఆక్వా రైతులు పాల్గొన్నారు.

సమస్యలను వెలుగులోకి తెచ్చే..

# జర్నలిస్టులకు ఎన్నో సమస్యలు



(మొదటిపేజీ తరువాయి)

ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్టుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం తరపున జర్నలిస్టులు 17 యేళ్లుగా పోరాటం చేస్తూనే ఉన్నారని చెప్పారు. నున్న మామిడి మార్కెట్ ఎదురుగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం ఉమ్మడి ఏపీలో వైయస్సార్ 480/2008 ద్వారా సుమారు మూడున్నర ఎకరాలు సొసైటీకి కేటాయించారని, అనంతరం బైపాస్ రోడ్ రావడంతో ఎకరం 30 సెంట్లు పోయిందని 2ఎకరాల 15 సెంట్లు మాత్రం భూమి ఇప్పుడు ఉందన్నారు. 2019కు ముందు టిడ్కో ఇళు కట్టివ్వాలని అనాటి సీఎం చంద్రబాబు ఆదేశాలు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. కేటాయించిన స్థలాన్ని ప్లాట్లుగా ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి ఆరోజు ఆ నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. ఆతర్వాత వైసీపీ అధికారంలోకి రావడంతో.. జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదని అంతేకాక అనేక మంది పాత్రికేయులపై కక్ష సాధింపుతో కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిందని అన్నారు. ఇప్పుడు కూడా ఈ స్థలంలో ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రత్యామ్నాయంగా కనిపిస్తుందని ఈ సొసైటీలో 150 మంది వరకు ఉండగా 14 మంది చనిపోయారని.. వారి కుటుంబాలకు కూడా న్యాయం చేయాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ నేతృత్వంలో ఇళ్లు నిర్మాణం చేస్తే బాగుంటుందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల జర్నలిస్టు సొసైటీకి కేటాయించిన స్థలం కొంతవరకు ఆక్రమణలకు కూడా గురైనట్లు తన దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక తహశీల్దార్‌కు వివరించి వాటిని తొలగించాలని చెప్పామన్నారు. జిల్లా కలెక్టర్ కు కూడా ఈ విషయాలను ఇప్పటికే తెలియచేసి, సర్వే చేయించాలని కోరామన్నారు. 17 యేళ్లుగా ఈ సొసైటీ కింద జర్నలిస్టులు ఈ స్థలం కోసం పోరాటం చేస్తూనే ఉన్నారని వారికి ఈ స్థలం కేటాయించి, ఇళ్ల నిర్మాణాలు చేయించాలని కోరారు. ఇందులో అన్ని పత్రికలు, ఛానల్స్ లో పని చేసేవారు, చేసి రిటైర్ అయిన వారు సభ్యులుగా ఉన్నారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల రెక్కాడితేగానీ డొక్కాడని వారు చాలా మంది ఉన్నారని వారికి పే రోల్స్ కూడా ఉండని పరిస్థితి అని పేదలకు స్థలాలు ఇచ్చిన విధంగా జర్నలిస్టుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని.. పట్టణాల్లో మూడు సెంట్లు, గ్రామాల్లో నాలుగు సెంట్లు స్థలం ఇవ్వాలని కోరారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రశ్న పై స్పందించిన రాష్ట్ర గృహ నిర్మాణశాఖ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సమస్య ఎప్పటి నుంచో తన దృష్టిలో కూడా ఉందని చెప్పారు. ఇటీవల జర్నలిస్టులు ఎమ్మెల్యే వెంకట్రావు ను కలిసి విజ్ఞప్తి చేశారని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.

సమాచారశాఖ రివ్యూ మీటింగ్‌లలో కూడా సీఎం సానుకూలంగా స్పందించారని జర్నలిస్టులు వారి వారి స్థాయిని బట్టి.. హౌసింగ్ డిపార్టుమెంట్ నుంచి నిర్మాణాలు చేపట్టే ఆలోచన చేస్తామని చెప్పారు. కేంద్రం నుంచి అనేక పథకాలు ఉన్నాయని సబ్సిడీ స్కీంలు కూడా వర్తించే అంశాలను పరిశీలిస్తామని అన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కూర్చుని మాట్లాడి... జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు. గన్నవరంలో 50 పడకల ఆసుపత్రి అవసరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్. గన్నవరంలోని మూడు మండలాల జనాభా కోసం 50 పడకల ఆసుపత్రి అవసరం ఉన్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో అధునాతన వైద్యసేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి మూడు నుంచి నాలుగు కోట్లు నిధులు తెచ్చేందుకు సిద్ధమని, దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రశ్న పై స్పందించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్. గన్నవరం విమానాశ్రయానికి అతిసమీపాన ఉన్న ఆసుపత్రిని 30 పడకల నుండి 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలనీ ఎమ్మెల్యే యార్లగడ్డ కోరారని, ఆర్థిక శాఖకు పంపించి నిధులు మంజూరు చేసేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

# పద్మ కుమారి సేవలు నభూతో.. నా భవిష్యత్తు లాగా ఉన్నాయి

మహిళా మణులలో.... మన ఆణిముత్యం వేల్పుల పద్మ కుమారి

**పెనుగంచిప్రోలు మార్చి 7 మేజర్ న్యూస్ :** ఆమె.. అత్యంత ప్రతిభావంతురాలు, సహనానికి ఆమె మారుపేరు, చక్కని చిరునవ్వు ఆమె సొంతం, మహిళా లోకానికి ఆమె అత్యంత ఆదర్శప్రాయం, గొప్ప పరిపాలనా దక్షురాలు, అత్యున్నత శ్రేణి విద్యావంతురాలు, పదవులు ఆమెను వెంటాడుతూ వస్తుంటాయి, పదవులకే ఆమె వన్నెతెస్తారు. రాజకీయాలకతీతంగా మహిళలంతా ఆమెను పద్మక్కా అంటూఎంతో అభిమానిస్తారు.... కల్మషం లేని చిరునవ్వు ఆమె సొంతం.... సకల గుణాల సుగుణాల రాశి... ఆమెను కొనియాడాలంటే ఇంక మాటలు ఏమీ ఉండవేమో.... ఆమే..పవిత్ర పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి వేల్పుల పద్మ కుమారి.. 2001వ సంవత్సరంలో పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నుండి ఆమె జిల్లా పరిషత్ సభ్యురాలుగా ఎన్నికయ్యారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ఏడు మండలాలలో ఆరు మండలాలు తెలుగుదేశం వశం కాగా ఒక్క పెనుగంచిప్రోలు మండలం మాత్రమే పద్మ కుమారి కి ఉన్న ఇమేజ్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా ఆమె ఒక్కరే ఎన్నిక కావడం జరిగింది. జిల్లా పరిషత్ సభ్యురాలిగా పెనుగంచిప్రోలు మండలాన్ని తీర్చిదిద్దడంలో ఆమె అత్యంత శ్రద్ధ వహించారు. మంచి పరిపాలనా దక్షురాలినిగా, జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలలో వాడి వేడిగా తన వాదిని ఆమె వినిపించేవారు. నాటి తెలుగుదేశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తన మండలానికి తగిన నిధులు కేటాయించకపోవడంతో, ఒక దశలో జిల్లా పరిషత్ కార్యాలయం ముందే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఆ తర్వాత కృష్ణాజిల్లా మహిళా సమాఖ్య( ఇందిరా క్రాంతి పదం) అధ్యక్షురాలిగా వరుసగా రెండు పర్యాయాలు ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా మహిళా లోకానికి ఆ కాలంలో ఎనలేని సేవలు అందించి, జిల్లా మహిళా సమాఖ్యలో అనేక సంస్కరణలకు ఆమె శ్రీకారం చుట్టారు. విజయవాడలో, మచిలీపట్నంలో, ప్రభుత్వ ఆసుపత్రులలో మహిళా జనరిక్ మెడికల్ షాపులను ( వైయస్సార్ సంజీవిని మందుల దుకాణం) లను రాష్ట్రంలో తొలిసారిగా ప్రారంభించారు. ఆమె ఆ పదవి నుండి దిగిపోయే నాటికి దాదాపు 50 లక్షల రూపాయల లాభాన్ని మహిళా సమాఖ్యకు అందించారు. మహిళల కోసం అనేక స్వయం ఉపాధి పథకాలను ఆమె ఏర్పాటు చేశారు. తర్వాత 2021లో పవిత్ర పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు. పెనుగంచిప్రోలు లో ఒక గొప్ప చిల్డ్రన్స్ పార్క్ ను ఆమె ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే కనీవినీ ఎరుగని విధంగా చెత్త నుండి సంపద తయారీ చేయు కేంద్రాన్ని( డంపింగ్ యార్డ్) ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. పెనుగంచిప్రోలు డంపింగ్ యార్డ్ ఒక సుందర నందనవనంగా, పార్కును తలపించే విధంగా ఉంటుంది. చెత్తను వర్మీ కంపోస్ట్ గా మార్చే చర్యలను చేపట్టారు.. దాదాపు 25 రకాల కూరగాయలను, ఆకుకూరలను అక్కడ పండిస్తున్నారు. నాటి కలెక్టర్ ఢిల్లీ రావు, నేటి కలెక్టర్ లక్ష్మీ షా ఈ విషయంలో సంపూర్ణమైన అభినందనలు తెలియజేశారు. పెనుగంచిప్రోలు గ్రామాన్ని చెత్త కుప్పలు, పెంట దిబ్బలు లేని గ్రామంగా అత్యంత సుందరంగా



తీర్చిదిద్దడంలో పద్మ కుమారి సేవలు నభూతో.. నా భవిష్యత్తు.. లాగా ఉన్నాయి. జగ్గయ్యపేట నియోజకవర్గం లోని అత్యంత సీనియర్ మహిళ ప్రజా ప్రతినిధిగా, మహిళా లోకంలో మంచి గుర్తింపు తెచ్చుకొని, ప్రజా జీవితంలో తనదైన శైలిలో విజయాలు సాధిస్తూ, ముందుకు సాగుతున్న పద్మ కుమారికి మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు అందిద్దాం..



## సెలవు దినాలలో కూడా అందుబాటులో క్యాష్ కౌంటర్లు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సెలవు దినాల్లో కూడా క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో ఎక్కువ మొత్తంలో పన్నుబకాయిలు ఉన్న వారి ఇంటి కుళాయి కనెక్షన్లు, డ్రైనేజీ కనెక్షన్లు శుక్రవారం ఉదయం రెవెన్యూ శాఖ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన మాట్లాడుతూ వన్ టౌన్, కొత్తపేట, రైల్వే స్టేషన్, గవర్నర్పేట, వాంబే కాలనీ, గాంధీ నగర్, పటమట, కరెన్సీ నగర్ తదితర ప్రాంతాల్లో ఎక్కువ పన్ను బకాయిలు ఉన్నవారి నీటి డ్రైనేజ్ కనెక్షన్లు తొలగించారని తెలిపారు. ప్రజలందరూ పన్నులను సకాలంలో చెల్లించి విజయవాడ నగరాభివృద్ధికి తోడ్పడాలని, ప్రజల సౌకర్యార్థం మార్చి 31, 2025 వరకు సెలవ దినాలలో కూడా విజయవాడ నగర పాలక సంస్థ అన్ని క్యాష్ కౌంటర్లు ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు అందుబాటులో ఉన్నాయని. ప్రజలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మార్చి 31, 2025 లోపు ఖాళీ స్థలం, ఇంటి, డ్రైనేజ్, నీటి పన్నులు చెల్లించి, అదనపు 2% వడ్డీ పడకుండా చూసుకోవాలని అన్నారు.

## ఉదయ్‌కి నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పంచాయితీ పరిధిలోని వసుమట్ల ఎస్సీ కాలనీ కి చెందిన పోలాబత్తిన ఉదయ్ కుమార్ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం యువ నాయకుడు మండలి వెంకట్రామ్ శుక్రవారం వసు మట్ల ఎస్సీ కాలనీలోని ఉదయ్ కుమార్ ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉదయ్ కుమార్ మృతి పట్ల సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈయనతో పాటు ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మండలి శివప్రసాద్, నాయకులు మండలి సుదీర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మాజీ ఎంపీ నందిగం సురేష్‌ని కలిసిన గౌతం



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను వైసీపీ అభిమాని బడే గౌతమ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు స్థానిక 8వ వార్డు కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ తల్లి కమలమ్మ ఇటీవల మరణించగా ఆమె దశ దిన కర్మలకు హాజరైన నందిగం సురేష్‌ను యువనేత గౌతమ్ కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గతంలో తన అరెస్టు సందర్భంగా మీడి యా వేదికగా గౌతమ్ తీవ్రంగా ఖండించిన సంఘటన గుర్తు చేసుకున్నారు.

### కూటమి నేతలపై కేసు పెట్టిన వైసీపీ అభిమాని గౌతమ్

నియోజకవర్గంలో రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి అలజడి సృష్టించాలనే దురుద్దేశంతో చట్ట వ్యతిరేకంగా అసాంఘిక గ్రూపుగా ఏర్పడి అవనిగడ్డ ప్రధాన సెంటర్లో వైఎస్ఆర్ పార్టీ అధి నేత మాజీ సీఎం వైఎస్ జగన్ బొమ్మలను దగ్ధం చేసి వైసీపీ పార్టీ పట్ల అనుచితంగా నినాదాలు చేసి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్న టీడీపీ, జనసేనలకు చెందిన నాయకులపై అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో శుక్రవారం రిపోర్టు చేశారు. ఈ రిపోర్టులో కూటమి నేతలైన కొల్లూరి వెంకటేశ్వరావు,బండే రాఘవ,బచ్చు రఘు నాథ్ మండలి వెంకట్ రామ్ (రాజా),మత్తి వెంకటేశ్వరరావు,రాజనాల వీరబాబు,రేపల్లె రోహిత్ నాయుడు,దాసినేని సాయి (చిరంజీవి) మరికొంత మందిపై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవలసిందిగా గౌతమ్ అవనిగడ్డ పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ దాఖలు చేసినట్లు గౌతమ్ తెలిపారు. కూటమి నాయకులు ఎటువంటి రిపోర్ట్ ఇచ్చినా స్టేషన్ బయటకు వచ్చి మరీ రిపోర్ట్ తీసుకుంటున్నట్లు ఫోటోలు దిగుతున్న అవనిగడ్డ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అధికార పార్టీ వత్తిళ్లకు భయపడి గౌతమ్ ఇచ్చిన రిపోర్టును పోలీస్ స్టేషన్ లో తీసుకుంటున్నట్లు ఫోటో తీసుకోవటానికి స్టేషన్ లో ఉన్న ఎ.ఎస్.ఐ జె.శ్రీనివాసరావు అనుమతి నిరాకరించటం, ఇచ్చిన రిపోర్ట్ కి నిబంధనలు అనుసరించి రసీదు కూడా ఇవ్వకపోవటం పట్ల గౌతమ్ విచారం వ్యక్తం చేస్తూ రిపోర్ట్ కాపీ ని తగు చర్యల నిమిత్తం పోలీస్ ఉన్నతాధికారులకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపుతున్నట్లు తెలిపారు.

# మాంసపు వ్యర్థాలను చేపలకు వేయరాదు



## వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధంగా చర్యలు

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనం లోని మీటింగ్ హాల్లో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే సురేష్ బాబు, చికెన్ మటన్ బీఫ్, ఫిష్ షాపుల యాజమాన్యులు యజమానుల తో వ్యర్ధ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల మాంసపు షాపుల నుండి వచ్చే వ్యర్థాలను ప్రైవేటు వ్యక్తులు సేకరించి వాటిని చేపల చెరువులకు వాడుతున్నారని, అలా చేస్తే ప్రభుత్వ ఉత్తర్వులు 56, అనిమల్ హస్బెండరీ డైరీ డెవలప్మెంట్ అండ్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ 04/11/2016 ప్రకారం మాంసపు షాపుల వారు వ్యర్థాలను చేపల చెరువులకు వేయకూడదని ఆదేశాలు జారీ చేయగా, ఆ వ్యర్థాల నిర్వహణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ వ్యర్థాల సేకరణ కొరకు తగిన మార్గదర్శకాలను తయారుచేసి త్వరలోనే సమగ్ర ప్రణాళిక ప్రకారం అభ్యర్థాలను సేకరించి వాటిని సరైన రీతిలో డిస్పోస్ చేసేటట్టు చర్యలు తీసుకుంటామని అన్నారు. వాటిని సేకరించడమే కాకుండా ఆ వ్యర్థాలను కంపోస్టింగ్, బయో మిథునైజేషన్ వంటి వివిధ పద్ధతులను వాడి వ్యర్థాల నుండి సంపద తయారు చేసేటట్టు చర్యలు తీసుకుంటామని అన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో మాంసం షాపులలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నిషేధమని, 120 మైక్రోన్లకంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్కు వాడారాదనీ, సానిటరీ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యామైన చర్యలు తీసుకుంటామని ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు అన్నారు. ఈ సమావేశంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపీనాయక్, సానిటరీ సూపర్వైజర్లు, మాంసపు షాపు యజమానులు పాల్గొన్నారు.

# పట్టణంలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్



**నందిగామ, మార్చి 7, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశాలతో స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి ఎల్లప్పుడూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మంచినీటి ఎద్దడి లేకుండా చెత్త సేకరణ ఎప్పటికప్పుడు తీసివేయాలని కాలువలోని మురుగు నీరు సరఫరా అయ్యే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని వీధి లైట్లను వెలిగేలా చూడాలని సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశాలను జారీ చేశారు. మంచినీటి పైపులైన్ మరమ్మతు పనులను పరిశీలించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గన్నవరపు అప్పారావు ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు,పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ,చాకిరి శ్రీనివాసరావు, కొమ్ము ప్రసాద్, సీతారామయ్య, దామాల రవి, కూటమి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమరవోలులో పర్యటించిన ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి







**పామర్రు మార్చి 7 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం కొమరవోలు గ్రామంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామ పొలిమేరలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాస్, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ లతోపాటు పలువురు స్థానిక నాయకులు కాకరాల హరిబాబు, కాట్రగడ్డ రమేష్, కోనేరు వేణుబాబు, పొట్లూరి రాజారావు, వల్లభనేని ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెనుమూడి లక్ష్మణరావు, గ్రామ సర్పంచ్ దిరిశం రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి ఎన్ స్నేహలత తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ముందుగా గుడివాడ - పామర్రు జాతీయ రహదారి పక్కన ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు - బసవతారకం విగ్రహాలకు నాయకులతో కలిసి భువనేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు ఆమెను సత్కరించి తమ గ్రామానికి స్వాగతం పలికారు. అనంతరం ఆమె గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కుబడును చెల్లించారు. ఆలయ అర్చకుడు చావలి నాగేశ్వరశర్మ పూర్ణకుంభంతో ఆమెకు స్వాగతం పలికారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి చలాది వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో అర్చకుడు నాగేశ్వరశర్మ ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

## స్వర్గీయ ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించిన భువనేశ్వరి

## పూల వర్షం కురిపిస్తూ ఆత్మీయ స్వాగతం పలికిన గ్రామస్తులు

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న భువనేశ్వరి





## దక్షిణ చిరువోలు లంకలో

# రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అవనిగడ్డ మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత ఆయన గ్రామ సచివాలయాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన పలు రికార్డులను పరిశీలించి అక్కడున్న రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్), భూమి ధ్రువీకరణ (గ్రౌండ్ వాలిడేషన్) ప్రక్రియలు సక్రమంగా జరిగితే రీ సర్వేలో నాణ్యమైన ఫలితాలు పొందవచ్చని, ఆ దిశగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఏ రైతుకూ అన్యాయం జరక్కుండా కచ్చితత్వంతో, పారదర్శకంగా రీ సర్వే నిర్వహించాలన్నారు. గ్రామంలోని ప్రతి రైతుకూ వారి పొలాల రీ సర్వే నిర్వహణ విషయాన్ని నోటీసు ద్వారా తప్పని సరిగా తెలియజేయాలన్నారు. రీ సర్వేలో ప్రభుత్వ భూములను కాపాడాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులు, సిబ్బందికి సూచించారు.బందరు ఆర్డీవో కే స్వాతి, భూ రికార్డుల సర్వే ఏడి ఎం జోషిలా, తహసిల్దార్లు, సర్వేయర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో స్వాతి అవనిగడ్డలోని 21 ఏ భూములను పరిశీలించగా సమీపంలో రేషన్ అందిస్తున్న ఎంబీయూ వాహనాన్ని కూడా తనిఖీ చేశారు.

## వీఎంసీ డైరీ లాంచ్ చేసిన మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి శుక్రవారం ఉదయం తమ చాంబర్లో అధికారులతో విజయవాడ నగర పాలక సంస్థ డైరీను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ డైరీ మున్సిపల్ కార్పొరేషన్ సేవలన్నింటినీ సమగ్రంగా ప్రజలకు అందుబాటులోకి తేవడానికి రూపొందించబడిందని, నగరవాసులకు ఉపయోగపడే అన్ని ముఖ్యమైన సమాచారాన్ని ఇందులో పొందుపరిచారని తెలిపారు. వీఎంసీ డైరీ ద్వారా ప్రజలకు మున్సిపల్ సర్వీసుల గురించి పూర్తి సమాచారం అందించారని, శుభ్రత, మౌలిక వసతులు, ఆరోగ్య,, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే సురేష్ బాబు, ఎగ్జామినేటర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అసిస్టెంట్ కమిషనర్లు వెంకటేశ్వరరావు, హెలెన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999